## విప్,ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్,అక్టోబర్31: ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వవిప్,ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు,బీఆర్‌ఎస్ పార్టీ నేతలు,పలువురు కార్యకర్తలు,సంక్షేమసంఘాల నేతలు ఆదివారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన



ఓటు హక్కు వినియోగంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా స్వీప్ అధికారి లత

దుండిగల్,అక్టోబర్31: ఓటు హక్కును పొందిన ప్రతిఒక్కరు దానిని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై మంగళవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డీ.పోచంపల్లి, గండిమైసమ్మ చౌరస్తా, బస్టాప్, విశాల్‌మార్ట్‌ల వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా తమపేరును నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఓటు హక్కు పొందిన ప్రతిఒక్కరు దానిని వినియోగించుకోవాలన్నారు. తద్వార మంచి ప్రజాప్రతినిధులను ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఓటర్లకు రాజ్యాంగం కల్పించిన ఒక చక్కని అవకాశమన్నారు. అనంతరం ఆయా ప్రాంతాలలోని మహిళలు, ఓటర్లచే ఓటుహక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా స్వీప్ అధికారి(ఏపీఎం) లత, డీపీఎం సురేశ్, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావు, గండిమైసమ్మ-దుండిగల్ మండలం తాసీల్దార్ సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో మహిళ ఆత్మహత్య

జీడిమెట్ల, అక్టోబర్ 31: మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా బలిజపేట మండలం, పెదపంకి గ్రామానికి చెందిన సింహాచలం నాయుడు కుటుంబం బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి రంగారెడ్డినగర్ డివిజన్ విజయనగర్ కాలనీలో నివాసముంటోంది. తన కుమార్తె భాగ్యలక్ష్మి(23)ని రమేశ్ అనే వ్యక్తితో వివాహం చేయగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల భార్యాభర్తల మధ్య విబేధాలు రావడంతో భాగ్యలక్ష్మి విజయనగర్ కాలనీలో ఉండే తల్లిదండ్రుల వద్దకు వచ్చి ఉంటోంది. కాగా గత మూడు నెలలుగా ఆమె అనారోగ్య సమస్యలతో బాధ పడుతోంది. మంగళవారం తల్లిదండ్రులు డ్యూటీకి వెళ్లగా ఇద్దరు పిల్లలు స్కూల్‌కు వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న భాగ్యలక్ష్మి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమానాస్పద స్థితిలో గృహిణి..

జీడిమెట్ల, అక్టోబర్ 31: అనుమానాస్పద స్థితిలో ఓ గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. ఎస్‌ఐ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్‌కు చెందిన వీరయ్య, ఎం.లక్ష్మి(42)లు భార్యాభర్తలు. వీరి కుమారుడు (23) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యనభ్యసిస్తున్నాడు. కాగా లక్ష్మి కుత్బుల్లాపూర్ ప్రధాన రోడ్డులో కర్రీ పాయింట్ నడుపుతోంది. మంగళవారం మధ్యాహ్నం భర్త బయటకు వెళ్లగా ఒంటరిగా ఉన్న లక్ష్మి గడియ పెట్టుకుంది. కొద్ది సేపటికి ఇంటికి వచ్చిన భర్త తలుపులు తట్టగా ఎంతకీ తీయలేదు. దీంతో వీరయ్య తలుపులు బద్దలకొట్టి లోనికి వెళ్లి చూడగా భార్య సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహానికి శవపంచనామా నిర్వహించి పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు నమ్మరు..

**ఆత్మీయ సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్**

దుండిగల్,అక్టోబర్31: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీ పథకాలను రాష్ట్ర ప్రజలు నమ్మేస్థితిలో ప్రజలు లేరని ప్రభుత్వవిప్,ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి శంభీపూర్‌రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధి,షాపూర్‌నగర్‌లోని ఎంజేఎస్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నిర్వహించిన డివిజన్ ప్రజాఆశీర్వాదసభకు వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 70ఏండ్లుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ ఎన్నికల్లో ఒక్కసారి తమకు అవకాశం కల్పించాలంటూ కల్లబొల్లి కబుర్లుచెబుతూ ప్రజలను మాయమాటలతో బురిడి కొట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఈ రెండుపార్టీలు తెలంగాణకు ఏం చేశారని ఓట్లకోసం వస్తున్నారని ప్రశ్నించారు. కాని సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఈ తొమ్మిది ఏండ్ల కాలంలో తన మేధాశక్తిని ఉపయోగించి డెబ్బై ఏండ్లల్లో జరుగని అభివృద్ధిని చేసి చూపించారని స్పష్టం చేశారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన బీఆర్‌ఎస్‌కు ప్రజలు పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ,బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, యువజన విభాగం అధ్యక్షులు దోడ్ల శ్రీను, నాయకులు డా.హుస్సేన్, ఫిరోజ్, మధు, అమీర్ ఖాన్‌తో పాటు పెద్దసంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లను సత్కరిస్తున్న కార్యకర్తలు



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మహిళలు

# ఎమ్మెల్యే వివేకానంద్ గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం..

**జోరుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం**

కుత్బుల్లాపూర్,అక్టోబర్31: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కేపీ వివేకానంద్ గెలుపు కోరుతూ మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధి 5వ వార్డు 55వ బూత్‌లో మాజీ ఎంపీపీ సన్నకవితశ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి బొట్టు దిద్ది..సంక్షేమ పథకాన్ని చేతబట్టి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను గెలిపించుకోవాలని ప్రచారం చేశారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి కూనమహాలక్ష్మినగర్, షిర్డిహిల్స్, భూదేవి హిల్స్ ప్రాంతాల్లో కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు.



జగద్గిరిగుట్టలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ కొలుకుల జగన్, పార్టీశ్రేణులు

- **బీఆర్‌ఎస్ సంక్షేమంపై ప్రజాస్పందన గొప్పగా ఉంది..**

జగద్గిరిగుట్ట, అక్టోబర్31: ప్రచారంలో ప్రజలు, ఎమ్మెల్యే వివేకానంద్ అభిమానులు విశేషంగా స్పందించి మద్దతు పలుకుతున్నారని కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లో మంగళవారం గడపగడపకూ ప్రచారంలో డివిజన్ ఇన్‌చార్జి ఏజేష్ నాయర్‌తో కలసి ఆయన పాల్గొన్నారు. కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



కొంపల్లిలో మహిళకు బొట్టు దిద్ది, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు ఓటేయాలని ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ సన్న కవితశ్రీశైలంయాదవ్, మహిళా కార్యకర్తలు

- నేడు జగద్గిరిగుట్టలో ప్రజాఆశీర్వాద సభ

ఎన్నికల ప్రచారం నేపథ్యంలో బుధవారం జగద్గిరిగుట్టలో ప్రజాఆశీర్వాదసభ జరుపుతున్నట్టు నిర్వాహకులు తెలిపారు. సోమయ్యగనర్‌లోని ఎం.కే.ఆర్ ఫంక్షన్‌హాలులో జరిగే కార్యక్రమంలో అతిథులుగా ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద, కార్పొరేటర్ జగన్ పాల్గొంటారు. ఉదయం 11గంటలనుంచి కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. బీఆర్‌ఎస్ ప్రచారంలో ముందుండేలా చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చిస్తారు. డివిజన్‌కు చెందిన నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.



రంగారెడ్డినగర్‌లో ప్రచారంలో కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్, నేతలు

- **వివేకానంద్‌కు హ్యాట్రిక్ విజయం కోరుతూ ముంబైలో మొక్కులు**

ప్రజాసంక్షేమాన్ని కోరుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్ మూడోసారి ఎన్నికల్లో విజయం సాధించాలని పలువురు నేతలు ప్రార్థించారు. ఇందుకోసం మంగళవారం వినూత్నంగా ముంబైలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు సందర్శించారు. సిద్ధివినాయక ఆలయంలో పూజలు జరిపారు. హాజీఆలీ దర్గాను సందర్శించి ఛాదర్‌ను అందజేశారు. తమ కోరిక తప్పక నేరవేరి హ్యాట్రిక్‌తోపాటు భారీ మెజార్టీ సాధిస్తారని వారు నమ్మకం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో విజయం సాధించాక మరోసారి మెక్కుతీర్చుకుంటామని వారుతెలిపారు. మహ్మద్ అబ్దుల్‌ఖాదర్, బాలునేత, తుమ్మనవీన్, అల్లాఉద్దీన్, ఫారూఖ్, యకూబ్ పాల్గొన్నారు.



చాదర్ సమర్పిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు